క్లుప్తంగా

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక


రుష్మిత

నల్లగొండ: నల్లగొండ ఎస్సీడీడీ బాలికల బీ హాస్టల్ విద్యార్థిని మీసాల రుష్మిత జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికై ంది. నల్లగొండ మాల్‌బౌలి బాలికల హైస్కూల్లో రుష్మిత పదో తరగతి చదువుతోంది. మంగళవారం నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన అండర్ -17 బాలికల పోటీల్లో పాల్గొన్న ఆమె ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికై నట్లు హాస్టల్ వార్డెన్ దూసరి భారతమ్మ, మాల్‌బౌలి పాఠశాల ప్రిన్సిపాల్ లలిత దేవి తెలిపారు. ఈ సందర్భంగా రుష్మితను ఎస్సీడీడీ డిప్యూటీ డైరెక్టర్ శశికళ అభినందించారు.

హామీలు అమలు చేయాలి

నాంపల్లి: కాంగ్రెస్ పార్టీ జీపీ కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో మరియమ్మ, ఈరమ్మ, లక్ష్మమ్మ, సులోచన, రవితేజ, రాములమ్మ పాల్గొన్నారు.

నాంపల్లి ఎస్‌ఐగా లింగారెడ్డి



నాంపల్లి: నాంపల్లి మండల ఎస్‌ఐగా లింగారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. లింగారెడ్డి ఇప్పటివరకు మిర్యాలగూడ రూరల్ ఎస్‌ఐగా పనిచేశారు. నాంపల్లి ఎస్‌ఐగా పనిచేసిన శోభన్‌బాబును నల్లగొండ వీఆర్‌కు అటాచ్ చేశారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులను తహసీల్దారు రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, సీనియర్ నాయకుడు కంచుకంట్ల సంపత్‌తో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సామల యాదయ్య, నాయకులు గిరి సత్తయ్య, నామని బుచ్చయ్య, రావుల రమేష్, జాజుల యాదయ్య, పగిళ్ల యాదయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

మర్రిగూడ : మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంపాల తిరుపతయ్య ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆదివారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు వడ్డె రమేష్ ద్వారా విషయం తెలుసుకున్న ఈఎల్‌వీ ఫౌండేషన్ అధినేత భాస్కర్ మంగళవారం తన ప్రతినిధుల ద్వారా తిరుపతయ్య కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్‌యాదవ్, ఈఎల్‌వీ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. అదేవిధంగా మర్రిగూడ మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన బల్లెం అబ్బయ్య–స్వరూప దంపతుల పెద్ద కుమారుడు బల్లెం ప్రణయ్ తలసేమియా వ్యాధితో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎన్‌ఆర్‌ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డి రూ.20వేలను మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు చెరుకు లింగంగౌడ్ ద్వారా అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సబితా యాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, గిరి యాదయ్య, కాలం శేఖర్‌రెడ్డి, పెరుమల చంద్రయ్య, నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నార్కట్‌పల్లి: గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐఎం నాయకులు మంగళవారం నార్కట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న, చెరుకు పెద్దులు, కుమ్మరి శంకర్, కొప్పు శ్రవణ్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కల్లూరి కంట్ల మహేశ్వర్, కట్ట రామచంద్రం, బుల్లెద్దు సైదులు, సోమనబోయిన సైదులు, అర్థం శ్రీనివాస్, మహమ్మద్ అలీ, దండు నాగరాజు, శ్రీను, గోపాల్ రామలింగయ్య పాల్గొన్నారు.

మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళి

నల్లగొండ: పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి స్ఫూర్తిగా కాంగ్రెస్ శ్రేణులు పనిచేయాలని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 16వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేశారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, నాయకులు కత్తుల కోటి, కూసుకుంట్ల రాజిరెడ్డి, చిట్ల వెంకటేశం, మధుసూదన్‌రెడ్డి, శ్యాంసుందర్, గాదరి రవి, దొంతినేని నాగేశ్వరరావు, కిన్నెర అంజి, యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, గాలి నాగరాజు, పెరిక అంజయ్య, పాదం అనిల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లిలో..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం నల్లగొండ పట్టణ సమీపంలోని చర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి 15వ వార్డు కాంగ్రెస్ నాయకుడు ఇస్రం శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిన్నపురెడ్డి జాన్ రెడ్డి, ప్రతీక్ రెడ్డి ,రాపోలు సత్తమ్మ, రాపోలు మంగమ్మ, పాలకేంద్రం చైర్మన్ సత్తిరెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పెరిక శంకర్, కటికం వినయ్‌కుమార్, ముక్కామల యాదయ్య, పిన్నపురెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

నల్లగొండ టూటౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర రెడ్డి 16వ వర్ధంతిని మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ విగ్రహానికి యూత్ కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, కత్తుల కోటి, దొంతినేని నాగేశ్వరరావు, పాదం అనిల్ కుమార్, గాదరి రవి, పెరిక అంజయ్య, పెరిక హరిప్రసాద్ , రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

సిలార్‌మియాగూడెంలో..

తిప్పర్తి : దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ వర్ధంతిని మంగళవారం తిప్పర్తి మండలంలోని సిలార్‌మియాగూడెం గ్రామంలో నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి డీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రవీందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యర్రమాద కవిత నరేందర్‌రెడ్డి, లొడంగి వెంకన్న, చింతకుంట్ల సుదర్శన్‌రెడ్డి, బద్దం సైదులు పాల్గొన్నారు.

మాండ్ర గ్రామంలో..

నార్కట్‌పల్లి మండలంలోని మాండ్ర గ్రామంలో వైఎస్‌ఆర్ చిత్రపటానికి గుండు నర్సింహ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో దాసిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దొండ రమేష్, యాట వెంకన్న, దొండ రమేష్, యేళ్ల శ్రీనివాస్‌రెడ్డి, భూపతిరెడ్డి, యాట కృష్ణయ్య, పంగ రామలింగయ్య, దాసరి రాజు, గురుజ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


కనగల్: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నల్లగొండ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు


నాంపల్లి: నివాళులర్పిస్తున్న అభిమానులు


చండూరు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వైఎస్సార్ సేవలు మరువలేని

మునుగోడు: దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు ఎప్పటికీ మరువలేనివని చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు అన్నారు. మంగళవారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ సీఎంగా పనిచేసినంత కాలం ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం, విద్యతోపాటు చేతినిండా పని దొరికిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మిర్యాల వెంకన్న, జాల వెంకన్న, పాలకూరి యాదయ్యగౌడ్, పాల్వాయి చెన్నారెడ్డి, జితేందర్‌రెడ్డి, పందుల భాస్కర్, ఆరేళ్ల సైదులు, మక్కెన అప్పారావు, మహేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. బస్టాండ్ కూడలిలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ చేసిన అభివృద్ధి, ఆయన ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనియాడారు. కార్యక్రమంలో గంట సత్యం ముదిరాజ్, దోటి వెంకటేశ్‌యాదవ్, ఇరిగి రాజు, నల్లగంటి మల్లేషం, పన్నాల లింగయ్య, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని చిత్తలూరు గ్రామంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కూడలిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మద్ది మహేష్, నాయకులు బొండు కృష్ణమూర్తి, ఎర్ర సైదులు, వంగూరి రవి, వంగూరి మల్లయ్య, గిరగాని వెంకన్న, తరాల శ్రీను, రమేష్, బండారి శివ తదితరులు పాల్గొన్నారు.


శాలిగౌరారం: చిత్తలూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


తిప్పర్తి : సిలార్‌మియాగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చిట్యాల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం వైఎస్సార్ వర్ధంతిని చిట్యాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, సాగర్ల గోవర్ధన్, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, మేడిశెట్టి ఉమాశంకర్, ఇబ్రహీం, బొబ్బల రాంరెడ్డి, జిట్ట చంద్రకాంత్, పోకల అశోక్, పోకల యేసు, సిలివేరు శేఖర్, కోనేటి ఎల్లయ్య, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, యిమ్మడి వెంకన్న, మన్నెం సైదులు, జిట్ట స్వామి పాల్గొన్నారు.

కనగల్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ 16వ వర్ధంతిని మంగళవారం కనగల్ మండలంలో నిర్వహించారు. కనగల్ ఎక్స్ రోడ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండెబోయిన భిక్షం యాదవ్, మాజీ ఎంపీటీసీలు పర్సనబోయిన రాజీవ్, తలారి జగాల్ మాజీ సర్పంచులు నర్సింగ్ సునీత కృష్ణయ్య గౌడ్, కటికనేని వెంకటేశ్వరరావు, గోలి నర్సిరెడ్డి, తలారి కరుణశ్రీ రవీందర్, మార్కెట్ డైరెక్టర్ ఎస్.కె కరీముల్లా, మండలి పరమేష్ యాదవ్, పోలే విజయ్ కుమార్, రాయల శ్రవణ్ కుమార్, నల్లబోలు సైదిరెడ్డి, జినుకుంట్ల అంజయ్య గౌడ్, రమేష్ పాల్గొన్నారు.

నాంపల్లి: మండలంలోని పకీర్‌పురం గ్రామంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 16వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ముదిగొండ శ్రీకాంత్, లాలయ్య, వెంకయ్య, కల్లాల యాదగిరిరెడ్డి, సుంకిరెడ్డి, జలంధర్ రెడ్డి, ముదిగొండ వెంకటయ్య, ఉగ్గపల్లి సత్యనారాయణ, అంజయ్య, తిరుపతయ్య, ఈదయ్య, ముదిగొండ యాదగిరి, సాయి, యాదగిరి , వెంకటయ్య సుధీర్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


మునుగోడు : వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


నార్కట్‌పల్లి: మాండ్ర గ్రామంలో ..


చిట్యాలలో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


నల్లగొండ: చర్లపల్లిలో..

వినాయక నిమజ్జన రూట్ మ్యాప్ పరిశీలన

రామగిరి(నల్లగొండ) : వినాయక నిమజ్జనం సందర్భంగా మంగళవారం నల్లగొండ పట్టణంలో ఆర్డీఓ అశోక్‌రెడ్డి రూట్‌మ్యాప్ పరిశీలించారు. పాతబస్తీ ఒకటో నంబర్ విగ్రహం నుంచి వన్‌టౌన్ వరకు రూట్ పరిశీలించారు. రోడ్డుకు అడ్డంగా ఉన్న విద్యుత్, కేబుల్ వైర్లు తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా వీటీ కాలనీ, ఎస్‌ఎల్‌ఎన్ స్వామి కాలనీ రూట్‌లను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్పీ శివరాంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పోలీసు సిబ్బంది, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

యూరియా అందించాలి

నకిరేకల్ : రైతులకు సకాలంలో యూరియా అందించాలని కోరుతూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నకిరేకల్‌లోని తిప్పర్తి రోడ్డులో పీఏసీఎస్ ఎదుట మంగళవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకురాలు కందాల ప్రమీల మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, నాయకులు ఆకుల భాస్కర్, వంటిపాక కృష్ణ, ఏర్పుల తాజేశ్వర్, కొప్పుల అంజయ్య, జిల్లా ఉపేందర్, భిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా


ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

శాలిగౌరారం: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాజీ సీఎం కేసీఆర్‌పై సీబీఐ కేసును నిరసిస్తూ శాలిగౌరారంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, నాయకులు చాడ హతీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, చంద్రమౌళి, మామడి సర్వయ్య, అక్కెనపల్లి శ్రీరాములు, మాచర్ల అంజయ్య, గోదల సురేష్‌రెడ్డి, పాక రాములు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

నల్లగొండ టౌన్: నల్లగొండ పట్టణంలో ఈ నెల 20న నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతు సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండలోని సంఘం కార్యాలయంలో కరపత్రం ఆవిష్కరించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సలివోజు సైదాచారి, అవుట రవీందర్, దేవరపల్లి వెంకట్ రెడ్డి, నోముల యాదయ్య, సాగర్ల మల్లయ్య, పాక లింగయ్య, భీమనపల్లి శంకర్, కొండేటి అంజయ్య, మన్నే శంకర్, బత్తుల యాదయ్య పాల్గొన్నారు.

పుస్తకాల పంపిణీ

తిప్పర్తి : మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు మంగళవారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్‌ఎంఎంఎస్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి, కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటర్లు, పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రదర్శన


మునుగోడు: ఓటరు జాబితా ఏర్పాటు చేస్తున్న ఎంపీడీఓ యుగేంధర్‌రెడ్డి

కేతేపల్లి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటర్ల తుది జాబితాను, పోలింగ్ స్టేషన్ల వివరాలను ప్రదర్శించినట్లు ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు తెలిపారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో 160 వార్డులు, 160 పోలింగ్ కేంద్రాల్లో 31,084 మంది ఓటర్లు నమోదైనట్లు తెలిపారు. వీరిలో 15,136 మంది పురుషులు, 15,947 మంది మహిళాఓటర్లు, ట్రాన్స్‌జెండర్ ఒకరు ఓటరుగా నమోదయ్యారని పేర్కొన్నారు.

నార్కట్‌పల్లి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పోలింగ్ స్టేషన్లు, ఓటర్ల తుది జాబితా ప్రచురించినట్లు ఎంపీడీఓ ఉమేష్ మంగళవారం తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాబితా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

మునుగోడు: మండలంలోని ఎంపీటీసీ స్థానాల ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లోని నోటీస్ బోర్డుల్లో ఏర్పాటు చేసినట్లు ఎంపీడీఓ యుగేంధర్ రెడ్డి తెలిపారు. ఆయా గ్రామాల ఓటర్లు జాబితాను పరిశీలించాలని పేర్కొన్నారు.

కట్టంగూర్ : స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు తుది జాబితా, పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ జ్ఞానప్రకాశ్‌రావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలో పురుషులు 18565 మంది, మహిళలు 18797 మంది, మొత్తం 37362 మంది ఓటర్లు, 206 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఓ స్వరూపరాణి, సూపరింటెండెంట్ చలపతి, పంచాయతీ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై సమీక్ష


సమీక్ష నిర్వహిస్తున్న ఆర్డీఓ శ్రీదేవి

చండూరు : మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పురోగతిపై చండూరు ఆర్డీఓ వందనపు శ్రీదేవి మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. చండూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల ఎంపీడీఓలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల వివరాలు, పనులు ప్రారంభించిన వారు, బిల్లుల చెల్లింపులు, ఇంకా పనులు ప్రారంభించని వారి పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, చండూరు ఎంపీడీఓ యాదగిరి, గట్టుప్పల ఎంపీడీఓ మాధవరెడ్డి, ఇతర ఎంపీడీఓలు పాల్గొన్నారు.

కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేదు

- మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు : కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో రూ.5 కోట్లు ఖర్చు పెట్టి కమిషన్ వేస్తే.. రూ.6 కోట్లు అధికారులు దుర్వినియోగం చేశారని రిపోర్టు ఇచ్చారని.. కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కాళేశ్వరం విచారణ కేసును సీబీఐకి అప్పగించినందుకు నిరసనగా మంగళవారం చండూరులో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్‌పై రాజకీయ కక్షలో భాగంగానే సీబీఐ విచారణకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందన్నారు. ఏ ప్రాజెక్టు అయినా ప్రారంభించిన తరువాత వ్యయం పెరుగుతుందని, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కూడా పెరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువు చంద్రబాబుకు గురుదక్షిణ కింద బనకచర్లకు నీళ్లు ఇవ్వడానికి కాళేశ్వరాన్ని ఎండబెట్టారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కుంగిన పిల్లర్ల రిపేరు కూడా కాంట్రాక్టరే చేస్తానన్నా కావాలనే కుటిల రాజకీయ క్రీడలో భాగంగా ఒప్పుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీలు కర్నాటి వెంకటేశం, అన్నెపర్తి శేఖర్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, నాయకులు కోడి వెంకన్న, పెదగోని వెంకన్న, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, ఇరిగి రామకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నకిరేకల్ : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజిత, మార్కెట్ చైర్‌పర్సన్ గుత్తా మంజుల అన్నారు. నకిరేకల్ పట్టణంలోని జెడ్పీ హైస్కూల్‌లో మంగళవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు గాజుల సుకన్య, యాసారపు లక్ష్మీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎస్‌జీఎఫ్ ఆటల పోటీలను మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి, స్పాన్సర్ రమేష్, చండూరు జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం కోటేశ్వర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మర్రిగూడ : విద్యార్థులు క్రీడల్లో రాణించి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మర్రిగూడ మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు క్రీడా సామగ్రి అందించడంతోపాటు విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, పందుల పాండుగౌడ్, బిచ్చునాయక్, కృష్ణ, జావెద్, లింగయ్య, ప్రధానోపాధ్యాయులు, పీడీ వేదవతి, ఉపాధ్యాయులు మాస బాలరాజు, జంగయ్య, హనుమంత్, కృష్ణారెడ్డి, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నవరాత్రి వేడుకలు


రామగిరి(నల్లగొండ): శ్రీనగర్ కాలనీలో పూజలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ టూటౌన్: పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల


పూజలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు


నల్లగొండ టూటౌన్: శాంతినగర్ కాలనీలో..


తిప్పర్తి : రామాలయంలో పూజలు చేస్తున్న మహిళలు


నల్లగొండ పట్టణంలోని గురుదాద్రి నగర్‌లో..